RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 276 పేజీలు - 08 శుక్రవారం 29 ఆగస్టు 2025

## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

### సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్28:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.



- కుబుంబ వివరాలు..
- పథకాల నమోదు
- అందరికీ లబ్ది కలిగేలా
- పథకాల రీ డిజైన్
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మిగతా2లో...

## గోదావరి జలాల తరలింపులో

# శ్రీపాద కీలకం



- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్28:** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో మిగతా2లో...

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

### చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్28:** ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మిగతా2లో...



## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్28:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. మిగతా2లో...

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

- సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు
- ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన



**తొలి అక్షరం/సిద్దిపేట,ఆగస్టు 28:** గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉధృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ మిగతా2లో...

# అల్పపీడనంతో అతలాకుతలం

- కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు
- ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం
- రెండ్రోజలు పాటు విద్యాసంస్థలకు సెలవులు
- అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్



**తొలి అక్షరం/నిజామాబాద్, ఆగస్టు 28 :** అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు మిగతా2లో...

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

### - హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన




**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 28 :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించనుంది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తు న్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి మిగతా2లో...

# సహాయక చర్యలకు హెలికాప్టర్లు

### ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



**తొలి అక్షరం/కరీంనగర్, ఆగస్టు 28 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షా లకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతు న్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను మిగతా2లో...

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో

# కెటిఆర్ పర్యటన

- వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత
- రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు



**తొలి అక్షరం/సిరిసిల్ల, ఆగస్టు 28 :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులే నట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపో యా యని అన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించి నట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా మిగతా2లో...

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# అల్పపీడనంతో అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు-పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కాను

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా? అని లోతట్టు- ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని చెప్పారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని సూచించారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజీ తరువాయి)

లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్28:

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# సహాయక చర్యలకు హెలికాప్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష
- బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం



తొలి అక్షరం/కామారెడ్డి,ఆగస్ట్28: జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు-ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు-గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ పూజలు

● నిర్వహించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి యమున- రంజిత్ రెడ్డి దంపతులు.



**తొలి అక్షరం/నెక్కొండ అగస్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో యువత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ప్రత్యేక పూజలు చేసిన నెక్కొండ మాజీ సర్పంచ్, నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి యమునా–రంజిత్ రెడ్డి, యువత యూత్ సభ్యులు శ్రీరంగం సంపత్, చల్లా శ్రీపాల్ రెడ్డి,కొల్లి రామచంద్రారెడ్డి, కుసుమ చెన్నకేశవులు,మెరుగు విజయ్,గంధం సుధాకర్ ,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నర్సంపేట కోర్ట్ ఏ జి పి బండి శివకుమార్, కక్కర్ల నాగయ్య, మెట్టు నరసింహారెడ్డి,వజ్రాల వెంకటరెడ్డి,ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,బత్తుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర ఐడియల్ పీపుల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు.



**తొలి అక్షరం/నెక్కొండ అగస్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వర ఐడియల్ పీపుల్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆ యూత్ ఆహ్వానం మేరకు ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లారగోతం రెడ్డి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోచల్లారగొత్తమ్మ రెడ్డి తో పాటు నేతుల సారంగపాణి, కక్కర్ల నాగయ్య, గడ్డం ఆనందం,చల్లా లక్ష్మారెడ్డి, బొమ్మరబోయిన ముత్తయ్, చందు. వెంకటేష్ యాదవ్ , అభినయ్ యాదవ్,చందు రెడ్డి,రాపాక రాజ్ కుమార్ యాదవ్, బండి తరుణ్ యాదవ్,శ్రావణ్, వినయ్,రెండావుల రాజేష్,యాదప్రఘు యాదవ్ శింబు బాబు లు పాల్గొన్నారు.

## లిటిల్ ఫైర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**తొలి అక్షరం/నెక్కొండ అగస్ 28:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా చిన్న కొర్పుల్ గ్రామం లోని లిటిల్ ఫైర్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజలో భాగంగా గణపతిని ప్రతిష్ఠించడం జరిగింది. సందర్భంగా ఆ యూత్ ఆహ్వానం మేరకు తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడం సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యడ అశోక్ నిర్వహణలో లిటిల్ ఫైర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది, లిటిల్ ఫైర్ యూత్ అసోసియేషన్ సభ్యులు కొయ్యడ రవళి, కొయ్యడ వర్షిత్, కొయ్యడ అక్షిత్, పిట్టల ప్రణయ, పిట్టల రుద్రాన్ష్, మాదాటి దీక్షిత, పిట్టల అక్షర, గంగాపురి అక్షిత, మాదాటి సాత్విక్, కొయ్యడ రుద్రాన్ష్, నూతన గంటి లోకేష్, కొయ్యడ మోక్షిత (నైసి) పానుగంటి రీతు చారి , కొయ్యడ స్రవంతి, కొయ్యడ లావణ్య, కొయ్యడ సంధ్య, పిట్టల స్రవంతి, కొయ్యడ యాకమ్మ , కొయ్యడ కవిత యాదమ్మ లు పాల్గొన్నారు.

## నిమజ్జనాల నేపథ్యంలో షాద్ నగర్‌లో చెరువుల పరిశీలన

**శంషాబాద్ డిసిపి రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక అధికారులు పర్యటన**

**షాద్ నగర్ ప్రాంతాల్లో మూడు చెరువులను పరిశీలించిన పోలీసు అధికారులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 28:** వినాయక చవితి నవరాత్రులలో నేపథ్యంలో ఆయన చెరువుల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా ఏర్పాటు చేసేందుకు షాద్ నగర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ డిసిపి రాజేష్, షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితరులు పలు చెరువులను సందర్శించారు. నవరాత్రుల ముగింపు అనంతరం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకులను నిర్వాహకులు ఆయా ప్రాంతాల వారిగా చెరువులను విభజించి వాటిని నిమజ్జనం చేసే విధంగా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు రూట్ మ్యాప్ నిర్ధారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి అవచనియ సంఘటనలు అదేవిధంగా చెరువులలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జనానికి అనువుగా ఉన్న చెరువులను కొండలను డిసిపి రాజేష్ పరిశీలించారని స్థానిక సీఐ విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ పరిధిలోని ఫరూక్ నగర్ లోని బొబ్బిలి చెరువు, దూసకల్, బుచ్చిగూడా చెరువులని పోలీసు అధికారులు సందర్శించారు. అదేవిధంగా బొబ్బిలిచెరువు వద్ద షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## వాగులు పరిశీలించి ప్రమాద నివారణకు తగు సూచనలు చేసిన కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు గురువారం గోలనుకొండ మరియు కొలనుపాక గ్రామాలలోని వాగులను పరిశీలించి ప్రమాద నివారణకు తగు సూచనలు చేసినారు.

## మండల కేంద్రంలోని అంతర్గత రోడ్ల పనుల నర్సంపేట శాసనసభసభ్యులు దొంతి పరిశీలన



**తొలి అక్షరం/నెక్కొండ అగస్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతనంగా చేపట్టబోయే నెక్కొండ నుండి పత్తిపాక సాయి రెడ్డి పల్లి, పత్తిపాక గ్రామపంచాయతీకి సంబంధించిన అంతర్గత రోడ్ల పనులని అధికారులు, ఇంజనీర్లతో కలిసి పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ పెసిడెంట్లు మదాటి శ్రీనివాస్,లావుడ్యా తిరుమల్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు,పోలిశెట్టి బాను కార్యదర్శులు అనుముల శ్రీధర్ రెడ్డి,కఠ్ర చెన్న రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,బూర్గు నరేష్ సుధాకర్ పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు,బోడ శ్రీకాంత్, బొల్లెబోయిన సురేష్,గోపినాయక్, పసునూరి లక్ష్మినారాయణ, దొమ్మటి నారాయణ, లావుద్యా రమేష్ సామ్య బానోత్ శ్రీకాంత్, బోడ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 28:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో వినాయక యూత్ గణేష్ మండల్ నిర్వాహకుల ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథునికి అర్చకులు రాజశేఖర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొప్పగా మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు విఘ్నేశ్వరుని కృపకు అందరూ పాత్రులే,వినాయకుడి పూజలలో అందరూ పాల్గొనాలని వినాయక యూత్ సభ్యులు కోరారు.ప్రథమ పూజా కార్యక్రమంలో జర్నలిస్టులు వానరసి జగన్, జగదీష్,గోపాల్ దంపతులు, వంశీ, సాయి,అభి, అరుణ్, బబ్లు , అనురాగ, పృధ్వి , శ్రీరామ్,రిత్విక్, సాయి నిఖిల్, భాగ్యనగర్ కాలనీ వాసులు, తదితరులు గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోత్కూల గూడ గ్రామ శివాజీ యూత్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

● గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెట్ట నాగేష్ ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 27:** షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో శివాజీ యూత్ గణేష్ మండల్ నిర్వాహకుల ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథునికి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెట్ట నాగేష్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాథునికి ప్రథమ పూజా కార్యక్రమంలో నాగేష్ దంపతులు , వారితో పాటు తదితర దంపతులు భక్తిశ్రద్ధలతో గణనాధుని పూజలో పాల్గొన్నారు.

## చేగిరెడ్డి ఘనపూర్ నర్సిమ మనువని జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

● ఆశీర్వదించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు మండల నాయకులు



**తొలి అక్షరం/జిల్లెడ్ చౌదరిగూడ, ఆగస్టు 28:** షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లెడ్ చౌదరిగూడ మండలం చేగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పుల్లారెడ్డి నర్సిమ మనువడు సుదిక్ష్ జన్మదిన వేడుకలకు హాజరై సుధీక్ష్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు ఈ వేడుకలలో జిల్లెడ్ చౌదరి గూడ మండల అధ్యక్షులు ఆఫీస్,మాజీ చౌదరిగూడ మాజీ జడ్పిటిసి బంగారు స్వరూప రాములు,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,జడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ ఎస్ నాయకులు మాహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,వజ్ర లింగం,కోనే నరసింహులు రావు,మాజీ సర్పంచులు బాబురావు,మాజీ ఎంపిటిసిలు రాములు, ప్రమోద్ రావ్,మానయ్య మాజీ PACS వైస్ చైర్మన్ వెంకటేష్ పటేల్ నాయకులు దర్గా రామచంద్రయ్య,మోతిలాల్ నాయక్,మద్దూరి బాలయ్య, నరేష్ గౌడ్, అంకం శేఖర్,నవీన్ పటేల్, కాసులాబాద్ గణేష్, వెంకటేష్, పాండు,రాములు,సత్యం,ప్రవీణ్, కేత్రిమోని నర్సిములు తదితరులు సుధీక్ష్ ను ఆశీర్వదించారు.

## దశదినకర్మకి హాజరైన మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగపూర్ గ్రామం దుబ్బాక నర్సింహ రెడ్డి తల్లి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్ష మయ్య గౌడ్, గ్యాదరి కిషోర్ కుమార్ మరియు మందడి రామకృష్ణ రెడ్డి,జి సోమీరెడ్డి పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**- బిఆర్ఎస్ సీనియర్ నేత, ఉప్పరిగడ్డ చందు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 28:** ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి.. విజయాలు కలిగేలా ఆ విఘ్నేశ్వరుడు సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలందరికీ మరియు ఉప్పరిగడ్డ గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషిచేద్దాం. అభినందనలతో.. బిఆర్ఎస్ సీనియర్ నేత, ఉప్పరిగడ్డ చందు నాయక్

## పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఏటేల్లి. నరసింహా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించిమృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నోముల ప్రవీణ్ యువజన నాయకులు నోముల స్వామి ముత్యాల శివ చిప్పలపల్లి రామచంద్రం చిప్పలపల్లి జితేందర్ చిప్పలపల్లి స్వామి నోముల యాదగిరి నోముల కృష్ణ చిప్పలపల్లి నరసింహ చిప్పలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు

## గణనాథుని పూజల్లో మాజీ వైస్ ఎంపీపీ



**తొలి అక్షరం/ రామన్నపేట, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కొలువుతీరిన పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన విగ్నేశ్వరుని నవరాత్రి వేడుకల్లో రెండవ రోజు మాజీ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గణనాధుని పూజలు చేయడం వల్ల గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, జీవిస్తారని,జీవితంలో వచ్చే అడ్డంకులు తొలగిపోతాయని, మనశ్శాంతి సానుకూల శక్తి పెరుగుతాయని, ప్రకృతికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో చిర్రగోని నవీన్, గోగు వెంకటరమణ,బద్దుల నరసింహ గోగు యాదయ్య, తోల్పూరి వరుణ్,చిర్రగోని సాయి కుమార్, బద్దుల మహావీర్, బద్దుల సద్గురు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ పాత ఎన్ హెచ్ హైవేను పరిశీలించిన విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో గల రైల్వే గేటు మరియు పాత ఎన్ హెచ్ హైవే ను పరిశీలించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. వారు అనంతరం మాట్లాడుతూ తొందర్లోనే రోడ్డు పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే రైల్వే గేట్ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు పంపిన తెలంగాణ ఉద్యమకారులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** 28 /08/ 2025 రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్టు కార్డుల కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు పోస్టు కార్డుల కార్యక్రమం నిర్వహించారు అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ , ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మండల అధ్యక్షులు నోముల శంకర్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా జార?ండ్ ప్రభుత్వం తరహా ఉద్యమకారులకు25వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండే మల్లేశం గుండ్లపల్లి బాలయ్య ఆముద శ్రీనివాస్ మోటే అంజయ్య పోత్నాని అశోక్ ఆళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ఓటరు లిస్టు జాబితా ప్రదర్శన

**- అభ్యంతరాలు ఉంటే పరిష్కారం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) )మండలంలోని అన్ని(23) గ్రామ పంచాయతీలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితాలను 192 వార్డులు మరియు 25533 ఓటర్ లిస్ట్ డిస్ప్లే చేయడం జరిగింది. కావున ఏమైనా అభ్యంతరాలు ఉంటే రేపు అనగా 29/08/2025 ,శుక్రవారం రోజు సాయంత్రం 5:00 వరకు తెలుపగలరని ఆత్మకూరు(ఎం)ఎంపిడిఓ జె రాములు నాయక్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిఓ జె పద్మావతి, కంప్యూటర్ మండల కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగపూర్ గ్రామానికి చెందిన దుబ్బాక నర్సింహ రెడ్డి మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, గార్లపాటి సోమీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యకళ పార్థివదేహానికీ పూలమాల వేసి నివాళులు అర్పించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు ( బైండ్ల )సూర్యకళ గురువారం మరణించగా వారి పార్థివదేహన్నీ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.



## రైతులకు సహాయం చేస్తున్న గ్రామస్తులు

- వరద కాలువలో చిక్కుకున్న రైతులు
- ఫలించని సిపిఎం పోరాటం ఆగని రైతుల కష్టాలు
- పుట్టిన ఊరు మమకారం మరచిన ప్రజాప్రతినిధులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 27:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో మునిపంపుల నుంచి లక్ష్మాపురం రోడ్డు మార్గం కలదు. ఈ రోడ్డు మార్గంలో లక్ష్మాపురం మునిపంపుల శివారు వరకు వందల మంది రైతుల వ్యవసాయ భూములు ఉన్నాయి ఈ మార్గంలో బీటీ రోడ్డు వేయాలని అవసరమైన చోట బ్రిడ్జిలు కట్టి అవసరమైన దగ్గర వంతెనలు కట్టి ఈ రెండు మార్గాలకు చక్కని రోడ్డు నిర్మించాలని ఎన్నోసార్లు సిపిఎం పార్టీ నిరాహార దీక్షలు పాదయాత్రలు నిర్వహించినది అయినా గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం గాఢ నిద్రలో ఉన్నది రైతులకు చక్కని రోడ్డు మార్గం తప్పకుండా అవసరం ఉన్నచోట ప్రభుత్వం తప్పకుండా రోడ్డు మార్గం వేయాలి గ్రామానికి సంబంధించిన పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులు ఉన్న గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం వెనక వరుసలో ఉన్నారు వారు ఆర్థికంగా ఉంటే చాలు వారు పుట్టిన గ్రామం ఎక్కడ పోతే ఏంది నేను బాగుంటే చాలు కదా అన్నట్లుగా వారి పరిస్థితి ఉన్నది నేటికైనా ప్రభుత్వం రోడ్డు అవసరం ఉందా లేదా అని ఒక సర్వే చేయించి తప్పకుండా రైతుల కష్టాలు తీర్చాలని మునిపంపుల లక్ష్మాపురం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు నేటికైనా ఆ ప్రజాప్రతినిధులు కనులు తెరవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

- తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 28:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు మరియు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండే ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వరద బాధితులకు పునరావాసం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం పంపిణీ ఏర్పాటు చేయాలని. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికంగా ఉండే యువత మరియు యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని భారీ వర్షానికి దేవుని చెరువు కట్ట తెగడంతో వరద ప్రవాహానికి ఇంటి గోడ కూలి యువర్ డాక్టర్ వినయ్ కుమార్ మృతి చెందడం జరిగింది. డాక్టర్ వినయ్ కుమార్ మృతి కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది.

## సైదాపురం చెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ చెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య . వరుణదేవుడు కరుణించి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు , వంకలు, చెరువులు నిండి జలకలను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామ చెరువు అలుగు పారుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు సారే చీర సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ద

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అడగగానే 50 బస్తాల సిమెంట్ అందచేత

**అందచేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపిన బండ్రు నరసింహులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఆరవ వార్డు బహదూర్ పేటలో బండ్రు నరసింహులు వికలాంగులు కావడం చేత అడగగానే 50 బస్తాల మంచి నాణ్యమైన సిమెంటును ఇస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇంటి నిర్మాణ నిమిత్తం 50 బస్తాల సిమెంటును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బండ్రు నరసింహులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం అతని పేరు వచ్చిన అతని ఇంటిని వేరొకరికి డబ్బులకు అమ్ముకోవడం జరిగింది. నేడు మా పరిస్థితి చూసి మాకు బీర్ల ఐలన్న సహకారంతో ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.మరియు అడగగానే ఐలన్న 50 బస్తాల మంచి నాణ్యమైన సిమెంట్ ని ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ప్రభుత్వ విప్ ఐలన్నకి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,ఆరవ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, ఆరవ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి అంజనేయులు, కూళ్ల నరసింహులు,కుళ్ళ సిద్దులు,వట్టిపల్లి రాజు,ఖమ్మం పల్లి శివకుమార్,ఊత పవన్, గజరాజు ప్రకాష్, సంగి విక్రం, సంగీ రంజిత్, దొంతుల లక్ష్మణ్,వస్పరి బాలయ్య,కుళ్ళ బుచ్చయ్య, వస్పరి నర్సయ్య,వస్పరి బాలస్వామి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు ఉచిత విద్యుత్ బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరుల ప్రాణత్యాగ ఫలితమే....

- విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లల పెంటయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో విద్యుత్ పోరాట అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ రైతాంగం పై, ప్రజలపై మోపుతున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉత్పతమైన ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ బారాలు వద్దే వద్దు అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం విద్యుత్ పోరాటం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్ల సభ్యులు కల్లూరి నగేష్, కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయ భాస్కర్, భావండ్లపెల్లి బాలరాజు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గొరిగే సోములు,వేముల సైదులు, బోగ సహదేవ్,మునుకుంట్ల లెనిన్, మెడబోయిన శ్రీనివాస్, పల్లె సత్యం,నీల ఐలయ్య,గంటే పాక శివకుమార్, గుండాల భిక్షం, ఆగు మల్లేశం,కన్నబోయిన యాదయ్య,ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,ఏబుషి రవి, శ్రీకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలంతా సుఖసంతోషాలతో వుండాలని విఘ్నేశ్వరునికి పూజలు చేసిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట కార్యాలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథుడిని నెలకొల్పి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని స్వామివారి దయతో ఆలేరు అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. నవరాత్రులు పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మరోసారి బీర్ల ఐలయ్య అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారీ వర్షం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు: తహసీల్దార్ వి లావణ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజలకు తెలియజేయునది భారీ వర్షములు ఉన్నందున ప్రజలెవరూ అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని తెలియజేస్తున్నాము. మరియు విద్యుత్ స్తంభముల వద్ద కానీ, చెట్ల కింద కానీ, నాలాలు ప్రవహించే ప్రదేశములో కానీ నిలబడకూడదని, అత్యవసరం అయినచో తగు జాగ్రత్తలు పాటిస్తూ బయటకు రావాలని, పాడు బడిన, శిథిలావస్తలో కలిగిన ఇండ్లలో నివసించకూడా ఈ రెండు రోజులు వేరే ఏదేని సుస్థిర ప్రదేశములో నివసించవాల్సిందిగా తెలియజేస్తూ మండల ప్రజలకు ఏదేని సమస్యలు ఎదురనట్లతే వెంటనే 9866210300, 9133425868 సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.మరియు గణేష్ మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు కరెంట్ తీగలతో జాగ్రత్తగా ఉండాలని తెలియజేయనైనది.అంటున్న ఆత్మకూరు(ఎం)తహసీల్దార్.

## వినాయక మండపం ఆడపడుచుల కోసం సీసీ వెయించిన విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఇటీవల ఆలేరు మున్సిపల్ ఆరో వార్డు బహదూర్ పేట కృష్ణరెడ్డి నగర్ లో యువతకు వినాయక మండపం ముందు మరియు ఆడపడుచులకు బతుకమ్మ జరుపుకోవడానికి ఇబ్బందిగా ఉంది అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యాని సీసీ వేయాలని వారం రోజుల ముందు అడగానే సుమారు 150000/- తో సీసీ వేయడం జరిగింది. గురువారం రోజు ఆ సీసీని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, ఆరవ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, 6వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి అంజనేయులు , కుళ్ళ సిద్దులు, ఊత పవన్, కుళ్ళ బుచ్చయ్య, గజరాజు ప్రకాష్, సంగి రంజిత్, మధు, తదితరులు పాల్గొనడం జరిగింది

## వ్యవసాయ బోరు బావుల స్టార్టర్లు కేబుల్ వైరు దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుంట గ్రామం మధిర ఎలుకబావికి చెందిన సామ మల్లారెడ్డి మామిడి తోటలో 2 స్టార్టర్లు మరియు కేబుల్ వైరు దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు.

# బిక్కేరు వాగుపైన బ్రిడ్జి ఏర్పాటు చేసి గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించాలి

**● బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ఆత్మకూరు నుండి మోరిపిరాల, సింగారంలకు మరియు ఆత్మకూరు నుండి కోరటికల్, పల్లెపాడు,పారుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిలో మధ్యలో వాగుపై ఐ లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయక రాకపోకలు నిలిపివేయడం జరుగుతుంది.వర్షం పడితే గ్రామాలకు రహదారి లేక వాగులో కొట్టుకొని పోయి ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయి. గతంలో 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులకు ఆలోచన లేదా?ఈ ప్రాంత ప్రజల కోసం బ్రిడ్జి నిర్మించి ఆదుకోవాలనే ఆలోచన కూడా లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సడక్ యోజన కింద నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని కనీసం బ్రిడ్జి కావాలని కోరడం లేదు. ఆత్మకూరు మండల ప్రజలందరూ గమనించగలరు వర్షాల వల్ల పొంగిపొర్లుతున్న వాగులు కుంటలు దగ్గరికి పిల్లలను పెద్దలు వెళ్లకుండా జాగ్రత్త తీసుకుంటారని ఆశిస్తున్నాం.మండల ప్రధాన కార్యదర్శి రేగటి మచ్చగిరి, కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, మైనార్టీ మోర్చా నాయకులు ఎండి అబ్బాస్, పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించిన రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీలో ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించడం జరిగినది ఏమైనా అభ్యంతరాలు ఉంటే 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తెలియజేయవచ్చు అని రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు పత్రిక ప్రకటనలో తెలిపినారుకొసమెరుపు ఏమనగా గత రెండు సంవత్సరాల నుంచి ఇదిగో ఎన్నికలు అదిగో ఎన్నికలు అని సామాజిక మాధ్యమాల్లో రాగా ఆశావాహులు గత రెండు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తూ ఉన్నారు నేటికైనా ఓటర్ల ముసాయిదా జాబితా రావడం చాలా మంచి కార్యక్రమం అని సందుల్లో సడే మియాలాగా కొంతమంది ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రెటరీ కారోబార్లతో కలిసి భూ కేటాయింపు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు చేసిన అడిగే నాధుడే కరువైనాడు అదే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి ఉంటేప్రజా ప్రతినిధి బాధ్యుడు అయ్యేవారు వారిని గ్రామ ప్రజలు నిలదీసేవారు నేటికైనా అవినీతిపరులైన అధికారుల నుండి మోక్షం కలుగుతుంది అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు

# గుజ్జ యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన చేయుత సభ్యులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గుజ్జ యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయుత. ఇటీవల మరణించిన గుజ్జ యాదగిరి కుటుంబమును పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఆలేరు పట్టణంలోని సిల్క్ నగర్ లోని గుజ్జ యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన చేయూత సభ్యులు వారి కుటుంబమునకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రవణ్ కుమార్, డాక్టర్ చింతకింది మురహరి, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, కుటుంబ సభ్యులు గుజ్జ రామకృష్ణ, గుజ్జ హరి కృష్ణ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 28:** వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గురువారం రోజు యాదగిరిగుట్టలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. వీరారెడ్డిపల్లి గ్రామంలో పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ సంతోషపడ్డారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికైనా ఇల్లు కానీ సంక్షేమ పథకాలు గాని అందియ్యలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 25 మందికి ఇళ్ల పట్టాలు అందించి రేషన్ కార్డులు దాదాపు 60 మందికి ఇవ్వడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వీరారెడ్డిపల్లి గ్రామ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు, తుర్కపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, తుర్కపల్లి మండల యూత్ అధ్యక్షులు వల్లేపు రమేష్, మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి, మన్నె మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల కనకరాజు, ఆకుల రాజు, కొంతం కనకయ్య, పైసా నాగర్జున, బరిగే వీరయ్య, పరశురాం మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1న మహా ధర్నాను జయప్రదం చేయండి

**● ప్రజాసమస్యల పరిష్కరంకై తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నిర్వహిస్తున్న మహా ధర్నా ● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని వచ్చే నెల సెప్టెంబర్ 1న చౌటుప్పల్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షున జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పాలకపక్షం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకు పోయాయని అన్నారు.ప్రధానంగా మంచినీళ్లు, విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని మొన్న పడిన వర్షాలకు రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయని మండలంలో ఉన్న విషపూరితమైన కెమికల్ కంపెనీలతో వచ్చే విష కాలుష్యంతో ఊపిరితిత్తులు గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులతో అనేక రకంగా ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు. ఈ వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ,కార్మికులు మహిళలు, యువకులు , పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. ఇంకా ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, చెరుకు లక్ష్మమ్మ ,పల్లె మధు కృష్ణ ,ఆదిమూలం నందీశ్వర్, జక్కిడి దేవేందర్ రెడ్డి, కొండే శ్రీశైలం ,బోదాస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు జెండర్ ఇక్వాలిటీపై అవగాహన




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంతిమ్మాపురం గ్రామంలో యూత్ ఎవర్ నెస్ ప్రాగ్రాం డాన్ బోస్కో సేవకేంద్ర మరియు విలీడ్ సంస్థ వారి సౌజన్యంతో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యువత జెండర్ ఈక్వాలిటీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యువజన వికాసానికి తీసుకోవాల్సిన చర్యల గురించి బోస్కో సేవ కేంద్ర తెలంగాణ కో ఆర్డినేటర్ అరుకల శిరీష వివరించారు. ఈ సందర్భంగా నీడ్స్ యన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ యువత చదువుతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నకోర్సులని నేర్చుకున్నట్లయితే జీవితకాలంలో త్వరగా సెటిల్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. వీటితో పాటుగా సామాజిక అంశాలు మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉన్నట్లయితే సమాజంలో కూడా ఒక మంచి యువజనులుగా గుర్తింపు పొందవచ్చునని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చేటువంటి వివిధ పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలని ఆయన తెలిపారు. యువత అభివృద్ధి చెందినప్పుడే యువజన వికాసం సాధ్యపడుతుందని ఇలాంటి కార్యక్రమాల కోసం తమ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రత్యేకించి యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కో సేవ కేంద్ర గ్రామ వాలంటీర్ కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి,గ్రామ యువతి యువకులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరణ




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో లూయీ బ్రెయిలీ వికలాంగుల కాలనీలో విహెచ్పిఎస్ జెండాను కాలనీవాసులతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో లూయి బ్రెయిలీ వికలాంగుల కాలనీ వ్యవస్థాపకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మాట్లాడుతూ వికలాంగులు ఆత్మగౌరవం, హక్కులు అసిత్వాన్ని కాపాడుకోవడానికి విహెచ్పిఎస్ ఆవిర్భావం జరిగిందని వికలాంగులు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారంటే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే.కృష్ణ మాదిగ భవిష్యత్తులో తీసుకునే ప్రతి నిర్ణయంలో వికలాంగులు, వృద్ధులు ఒంటరి మహిళలు, మహాజనులంతా భాగస్వామ్యం కావాలని భవిష్యత్తులో వికలాంగుల కోసం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 40 లక్షల మంది వికలాంగులను మోసం చేసి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తక్షణమే వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని,వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు చేనేత పింఛన్దారులందరికి 4000 రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# కురారం చెరువును సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** కుర్రారం చెరువు కత్వా తెగిపోవటంతో చెరువు కత్వను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.కుర్రారం గ్రామ చెరువు కత్వా 4.4 కోట్ల రూపాయలతో మంజూరు.కాగా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాబోయే నీటి నిల్వ కోసం అధికారులు, రైతులు శ్రమించాలని బీర్ల అయిలయ్య తెలిపారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కుర్రారం చెరువు కత్వా మరమ్మతులు, శాశ్వత పరిష్కార కోసం మాట్లాడారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన తలారి గణేష్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** రామన్నపేట మండలం ప్రెస్ క్లబ్ సభ్యులను వేటు రిపోర్టర్ తలారి గణేష్ సన్మానించినారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ.శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అప్పం. చెన్న కేశ్వర్ఉపాధ్యక్షులు నోముల శంకర్ కోశాధికారి రమేష్ సీనియర్ పాత్రికేయులు భైరబోయిన రమేష్ దేవి రెడ్డి సత్తిరెడ్డి రాజు సార్బూరుగు వెంకటేష్ వీరమల్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్**

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట**

**టిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్థానిక సంస్థలకు రామన్నపేట మండలం నుంచి సిద్ధంగా ఉన్నామని టిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపినారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆశీస్సులతో కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుకు చేస్తూ అమలు చేస్తున్న 420 హామీలను ప్రజా క్షేత్రంలో ఉంచి ఎన్నికలకు సిద్ధంగా ఉంటామని తెలిపినారు

# భారీ వర్షసూచన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదు:**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** వాతావరణ సూచనల మేరకు జిల్లాలో గురువారం భారీ వర్షం వచ్చే అవకాశం ఉండటంతో, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని, చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని,ఎస్పీ ఆదేశి ంచారు.పట్టణాలు, గ్రామాల్లో వర్షసూచనలపై పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం (టామ్, టామ్), సోషల్ మీడియా, స్థానిక వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు సమాచారం అందిస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో టచ్‌లో ఉండాలి. అత్యవసరమైతే డయల్ 100 కి ఫోన్ చేయాలి లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 56 928 ను సంప్రదించాలని సూచించారు.ఎలాంటి పశు సంపదనష్టం, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి స్థానిక పరిస్థితులపై ఎస్పీ కార్యాలయం కు పోలీస్ స్టేషన్ లు నివేదికలు సమర్పించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ఆదేశించారు.

# విఘ్నేశ్వరుని కృప ఉంటే మన ప్రయత్నాలన్నీ పలిస్తాయి

**- మొదల్లగూడ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి దంపతులు**





**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 28:** విఘ్నేశ్వరుని కృప ఉంటే మనం అనుకున్న ప్రయత్నాలన్ని పలిస్తాయని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలం మొదల్లగుడ గ్రామంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి దంపతులు. మాజీ సర్పంచ్ నాగర్కుంట శోభా రెడ్డి,ఉమా ప్రవీణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసి కట్న మాదవి రవీందర్,నాయకులు రమేష్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శివరాములు గౌడ్,రాజు గౌడ్,క్రిష్ణ గౌడ్,విక్రమ్ రెడ్డి,శ్రీధర్ గౌడ్, యువకులు పాల్గొన్నారు.

# నేడు మరిపెడ బంగ్లాకి పద్మ మంద కృష్ణ మాదిగ రాక

**మండల ప్రజలు తరలివచ్చి ఎం ఆర్ పి ఎస్ సభను విజయవంతం చేయండి**

**ఎంఆర్పిఎస్ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి రాంపొంగు యశ్వంత్**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 28:** మంద కృష్ణ మాదిగ కి పద్మ శ్రీ అవార్డు వచ్చినాక మొదటిసారి గా మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి విచేస్తున్న సందర్భంగా ANR గార్డెన్ లో ఎం ఆర్ పి ఎస్ నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ప్రభుత్వం 2023 ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలు ఏవైతే అమలు కానివి ఉన్నాయో వికలాంగుల కు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారు కావున mrps& msp నాయకులు అదేవిధంగా వికలాంగులు అందరూ పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# రెండవ రోజు గణపతి నవరాత్రి ఉత్సవాలు





**తొలి అక్షరం/నర్సింహు లపేట. ఆగష్టు. 27:** మండలంల కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలలో వీధి వీధినా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు తమ ఇండ్లలో సైతం బుధవారం వినాయక పూజలు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. గ్రామాల్లో వాడ వాడనా గణపతి మండపాలు అందంగా ఏర్పాటు చేసి వినాయకచవితి రోజున ఉదయం నుండి రాత్రి వరకు పెద్ద ఎత్తున బారీ విగ్రహాలు ప్రతిష్ఠింపజేశారు. తొమ్మిది రోజులు స్వామి వారికి వేద బ్రహ్మణులచే రెండు పూటలా దంపతులు పూజలు చేయిస్తుం టారు. మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్ లో ఓం సాయి భక్తబృందం ఆధ్వర్యంలో మంద పూలమ్మ -వెంకన్న, మంద ఉమా -ఉదయ్ దంపతులు (పది) 10 ఫీట్ల విగ్రహాన్ని అందించగా ఐల మౌనిక-సాయి కుమార్ దంపతులు 10 కేజీల లడ్డు, మర్రి శ్రవంతి -జంపయ్య దంపతులు 5 కేజీల లడ్డు, మంద రామనర్సమ్మ-సత్యం, మంద మళ్ళీశ్వరి-వీరన్న దంపతులు 5 కేజీల లడ్డులను వారి ఇండ్ల నుండి బాజా చప్పుల్లతో మండపమునకు తెచ్చి స్వామి వారికి నైవేద్యంగా అందించడం జరిగింది. ఈ లడ్డూలను నిమజ్జనం రోజు తేది. 06.09.2025 శనివారం సాయంత్రం వేలం వేయడం జరుగుతుందని భక్త బృందం సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సమీపంలో ని మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో పాల్గొన్నారు. ఓం సాయి భక్త బృందం సభ్యులతో పాటు భక్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ

**● భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు ● శ్రయించి అప్పుల పాలు కావద్దు ఇల్లు గుల్ల చేసుకోవద్దు-డి ఎం అండ్ హెచ్ ఓ ● ప్రైవేట్ హాస్పిటల్లు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ● ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేదు. ● మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్లకు సంప్రదించండి.! ● షాద్ నగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన-డిఎంఅండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు**




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 28:** వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు..గురువారం షాద్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు పెరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల ముందస్తు కేసులను గుర్తించడానికి మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి అంతటా ఇంటింటి సర్వేలు ప్రారంభిస్తామని చెప్పారు.వైద్యం కోసం వచ్చే రోగులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆరోగ్య శాఖను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఈగలు దోమల వల్ల మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాలు వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శాఖ పరిధిలో అందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎక్కడ మందుల కొరత లేకుండా అన్ని సెంటర్లలో మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు పరిసరాల్లో ఎక్కడ నీరు నిలవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో పంచాయతీల సమన్వయంతో ఆరోగ్య కార్యకర్తలు పనిచేసేలా చూసుకుంటున్నామని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఆరోగ్య కార్యకర్తలు ఉంటారని అన్నారు. ముఖ్యంగా పసిపిల్లలు,గర్భిణీలు, వృద్ధులు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకూడదని ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రైవేట్ హాస్పటలను సంప్రదించి అప్పుల పాలు కావద్దని ఇల్లు గుల్ల చేసుకోవద్దని కోరారు. ఈ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు ఐ జి జి, ఐ జి ఎం, ఎలిసా పరీక్షలు చేయించుకున్న తర్వాత అందులో పాజిటివ్ అని నిర్ధారణ అయితేనే డెంగ్యూ కేసుగా వ్యవహరించాలని రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గినంతమాత్రాన డెంగ్యూ కేసులుగా చూడొద్దని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఉచిత టెస్టులు చేయించుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని అన్నారు. ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయకూడదని అలా చేసే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, హాస్పిటల్ సూపరిండెంట్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగల్భాలు పలకం.. పనిచేసి చూపిస్తాం..

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి లక్ష్మీదేవి పల్లి సందర్శన.. ● ఇంజనీరింగ్ అధికారులతో స్థల పరిశీలన.. ● రైతులు సహకరిస్తే త్వరలోనే కల సాకారం అంటున్న ఎమ్మెల్యేలు.**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 28:** గత ప్రభుత్వంలో ప్రగల్భాలు పాలు పలికేది లేదు.. అనుకున్న లక్ష్యాన్ని వదిలేది లేదు.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సాధిస్తాం.. రెండు నియోజకవర్గాలకు సాగునీటిని అందిస్తాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడు చౌదరిగుడా మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం గత ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్ నగర్, పరిగి నియోజకవర్గాలు సముద్రమట్టానికి 570 మీటర్ల ఎత్తున ఉండటం వల్ల రెండు చోట్ల సాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. అందుకే ఈ రిజర్వాయర్ ను సాధించుకోవాలని పరిగి ఎమ్మెల్యే, తాను అసెంబ్లీలో కూడా సుదీర్ఘంగా మాట్లాడమన్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ఎద్దడిని నివారించాలన్న ఉద్దేశంతో పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి కూడా ఇందుకు సానుకూలంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఇక్కడి రిజర్వాయర్ కు ఉదండాపూర్ ద్వారా, లేదా చేవెళ్ల ప్రాణహిత ద్వారా, అప్పర్ కృష్ణ ద్వారా నీరు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకు గతంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో ప్రాణహితను కాదని కాలేశ్వరం నిర్మించి దానిని కూలేశ్వరంగా మార్చారని ఎద్దేవా చేశారు. అందుకే ప్రజలు వారి పాలనకు చెరమగీతం పాడారని అన్నారు. ప్రస్తుతం మూడు అవకాశాల ద్వారా నీటిని పొంది లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ త్రివేణి సంగమంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు సమస్య తీర్చేందుకు సమయం దగ్గర పడిందన్నారు. అంతేకాకుండా పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాల మీదుగా ఆర్ఆర్ఆర్ రోడ్డు కూడా త్వరలోనే ప్రారంభం కాన ఉందని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు సమయంలో ఎంతోమంది ధర్నాలు, ఆందోళనలు చేశారని కానీ ప్రస్తుతం హైదరాబాదుకు ఔటర్ రింగ్ రోడ్డు తలమానికంగా మారిందని అన్నారు. కొందరు గత పాలకులు ఔటర్ రింగ్ రోడ్డును కూడా అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. మా పిలుపుమేరకు ఈరోజు టెక్నికల్ సిబ్బంది, ఇంజనీర్లు వచ్చి ఇక్కడి పరిస్థితిని పర్యవేక్షించాలని వెల్లడించారు. రైతులను భూముల కేటాయింపు విషయంలో ప్రత్యర్థులు బెదిరింపులకు గురి చేసే అవకాశం ఉందని, రైతులు అనవసరమైన భయాలు పెట్టుకోవద్దని సూచించారు. అవసరము అయినంత మేరకే భూమి రైతుల నుంచి సేకరించి వారికి పరిహారం కచ్చితంగా అందజేస్తామని వెల్లడించారు. మైసమ్మ సాక్షిగా చెబుతున్నాను నాకు గాని, పరిగి ఎమ్మెల్యేకు గాని ఎటువంటి స్వార్థం లేదు. ఈ రిజర్వాయర్ ను సాధించడం, రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవడమే మా ముందున్న లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఒక మంచి అడుగు ముందుకు పడిందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** గత 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని రాష్ట్ర ప్రజలకు సాగించిన దసరా వారి పోరాటంలో నేలకొరిగిన అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.విద్యుత్ చార్జీల పెంపు వ్యతిరేక పోరాట అమరవీరులైన విష్ణువర్ధన్, బాలస్వామి,రామకృష్ణ చిత్రపటానికి గురువారం మహబూబాబాద్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద జోహార్లు అర్పించారు.రవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అనుకూల విధానాలపై తెలుగు ప్రజలు సాగించిన గొప్ప తిరుగుబాటు అని అన్నారు. బహుళజాతి కంపెనీల ఆదాయాలను పెంచడానికి నాటి చంద్రబాబు తెలుగు ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో మోయలేని భారాన్ని నిరసిస్తూ మూడు నెలల నిరంతర పోరాటం సాగిందని అన్నారు. అందులో భాగంగా 2020 ఆగస్టు 28న హైదరాబాదులోని బషీర్బాగ్ వద్ద 50,000 వేల మంది ర్యాలీగా వస్తుంటే వారిపై కాల్పులు జరిపారని ముగ్గురు చనిపోగా వందలాదిమంది క్షతగాత్రులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇనుప కంచలు, గుర్రాలతో తొక్కించటం టియర్ గ్యాస్, వాటర్ క్యాన్లతో దాడి చేసి అమాయకులైన వందలాదిమందిపై కేసులు నమోదు చేశారని అన్నారు. ఆ పోరాటంలో మరణించిన విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణులు తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. నేడు కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మగాని సత్యం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బూర్గుల మోష, చిత్తారి పాపయ్య, ఫుల్ సింగ్, సిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** రోటరీక్లబ్ మహబూబాబాద్ డీస్ట్రిక్ - 3150 నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. స్థానిక ఆర్.సి. కన్వెన్షన్ హాల్లో మంగళవారం రాత్రి జరిగిన ఈకార్యక్రమానికి క్లబ్ పూర్వ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా కురవి దేవస్థానం చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, రోటరీక్లబ్ డీస్ట్రిక్ అసిస్టెంట్ గవర్నర్ సందసాని నరేష్, టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి సమక్షంలో నూతన అధ్యక్షులుగా వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీగా జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ గా శంతన్ రామరాజు చేత సందగాని నరేష్ ప్రమాణస్వీకారం చేయించారు. అతిధులు మాట్లాడుతూ రోటరీక్లబ్ అంటేనే సమాజ బందువని, గత పదిహేడు సంవత్సరాలుగా మహబూబాబాద్ ప్రాంతంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, బెంచీలు, సైకిళ్ళు అందజేసిన ఘనత రోటరీక్లబ్ దే అని కొనియాడారు. నిరుపేదలకు మెడికల్ క్యాంపులద్వారా వైద్య సహాయం,వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించిన గొప్ప సంస్థ రోటరీక్లబ్ అనిప్రశంసించారు. సమాజంలో ఏ సమస్య వున్నా నేనున్నానంటూ ముందుకొచ్చే రోటరీక్లబ్ సహకారం అభినందనీయమన్నారు. డాక్టర్లను, రైతులను, సమాజ సేవకులను గుర్తించి వారికి మరింత ఉత్సాహాన్నిచ్చే ఎన్నో కార్యక్రమాలు రోటరీ క్లబ్ నిర్వహించిందబ్బారు. ఏదేమైనా మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు ఇకముందు కూడా విస్తృత స్థాయిలో జరగాలని ఆకాంక్షించారు. అనంతరం నిరుపేద మహిళలు వ్యాపారం చేసుకునేందుకు జంబో గొడుగులు అందించారు.ఆత్మీయ ముఖ్యఅతిధులకు బొకే శాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యుల కుటుంబసభ్యులు, రోటరీక్లబ్ డీస్ట్రిక్ లీడర్లు తోర్నాల నగేష్ కుమార్, బిక్కి వెంకటేశ్వర్లు, కడారి నాగేందర్, గిరిధర్ గుప్త, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్,లక్ష్మి నర్సింహారావు, జంగాల నర్సింహారావు,ముల్లంగి మోహన్ రెడ్డి,వల్లాల రమేష్, వనమాల సురేష్ దూదికట్ల సత్యం, జంగాల మంగపతిరావు, బోయినిపల్లి సతీష్ రావు, అచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు కేపీ వాహనం ధ్వంసం కేసులో వీడిన మిస్టరీ..

**● షాద్ నగర్ సిఐ విజయకుమార్..**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 28:** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, టిడబ్ల్యూజేఎఫ్ నేత ఎం.డి ఖాజా పాషా (కేపీ) తార్ వాహనం ధ్వంసం కేసులో పురోగతి లభించింది. గత కొన్ని రోజుల క్రితం అర్ధరాత్రి వాహన అద్దాలను ధ్వంసం చేసిన ఘటన పై రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ ప్రాంత జర్నలిస్టులతో పాటు స్థానిక రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక వేత్తలు తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో వాహనం ధ్వంసం పై కేసు నమోదు చేసుకున్న సీఐ విజయ్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి ఈ వ్యవహారంలో ముమ్మర దర్యాప్తు చేశారు. జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం కేసులో పలువురు అనుమానితులను రైతు కాలనీలో విచారించారు. ఈ నేపథ్యంలో రైతు కాలనికి చెందిన ఎం.డి ఖలీల్ వాహనం ధ్వంసం కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చారు. సాంకేతిక ఆధారాలు, సిసి టీవీ ఫుటేజ్ తదితర విషయాలను పరిగణలోకి తీసుకొని ఎండి ఖలీల్ పై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ మీడియాకు గురువారం తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానంగా ఇచ్చారు. ఇదిలా ఉండగా గతంలో జర్నలిస్టు కేపీపై ఖలీల్ కేసులు పెట్టారని ఆ కేసులు కూడా కోర్టులో కొట్టివేయడం జరిగిందని ఈ నేపద్యంలో ఇటీవల కాలంలో కాలనీలో జర్నలిస్టు కేపీ మరొకరికి మధ్య వాగ్వాదం జరిగిన విషయాన్ని గుర్తించి వాహనాన్ని ధ్వంసం చేస్తే అతనిపైకి ఈ నేరం వస్తుందనే కుట్రతో వాహనాన్నీ ఖలీల్ కారు ధ్వంసం చేయడం జరిగిందని ఈ కేసులో తెలిసింది. విధ్వంసం వెనుక మరికొందరి హస్తం ఉండవచ్చని జర్నలిస్ట్ కేపీ పోలీసు శాఖకు వినతి చేయడంతో ఆ దిశలో కూడా కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జర్నలిస్ట్ కేపీని మీడియా వివరణ కోరగా గతంలో కొందరి ప్రోత్భలంతో తనపై తప్పుడు కేసులు తనపై నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు కొందరి ప్రోత్బలంతోనే తన వాహనంపై దాడి చేశారని అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం కేసులో మిస్టరీ వీడినందుకు పోలీసులకు స్థానిక జర్నలిస్టులు ధన్యవాదాలు తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం జరగకుండా చూసుకోవాలని కోరారు.

# తెలంగాణలోనే మహిళలకు ఉత్తమ ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల కాకతీయ యూనివర్సిటీ మహిళ ఇంజనీరింగ్ కళాశాల

**● రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం**






**తొలి అక్షరం/వరంగల్,ఆగస్టు 28:** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇందనీరింగ్ కళాశాలు ఒక ప్లేస్మెంట్ నాలెడ్జ్ కేంద్రం అని రీజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఉమెన్స్ ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం ఉదయం విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె. వీణ అధ్యక్షతన జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు విశ్వవిద్యాలయంలోని వసతుల గూర్చి వివరించారు. నిష్ణాతులైన ఆధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందించడంలో మహిళా ఇయినీరింగ్ కళాశాల అధ్యాపక బృందం ముందంజలో ఉందని,విశ్వవిద్యాలయంలో ఎలాంటి ర్యాగింగ్ ఉండదు అని విద్యార్థినులకు మహిళ సెక్యూరిటీ ద్వారా భద్రత కల్పిస్తున్నామని అన్నారు. వివిధ జిల్లాల నుండి ఇతర ప్రాంతాల నుండి పచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహాలు పెట్టుకోకూడదని మా సొంత పిల్లల్లా చూసుకుంటామని అన్నారు. విద్యతోపాటు ఆల్ రౌండ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రతి సెక్షన్ కి ఒక కోఆర్డినేటర్ ఉంటారని అన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎన్.ఐ.టి నుండి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్. సైలేజ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులతో పోల్చుకోకూడదని, మార్కులు మాధ్యమం ప్రధానం కాదని, క్రమశిక్షణ కష్టించే పనితత్వం నిజాయితీ విజయానికి సూత్రాలు అని తెలిపారు.విద్యార్థులు ఏదైనా సాధించాలి. అంటే పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రతి ఏటా ఆఖరి సంవత్సరం విద్యార్థులు ప్లేస్ మెంట్ ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు.. క్రిన్సిపాల్ కె. బిక్షాలు మాట్లాడుతూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల 2013లో ఏర్పడినప్పటి నుండి నేటి వరకు క్రమక్రమేన మెరుగు పడుతున్నదని ఇతర కళాశాలలకు దిక్సూచిగా మారిందని అన్నారు. ఈ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.,ఎన్.సి.సీలు కూడా న్నాయని ప్లేస్మెంట్లో ముందులో టుందని, వినూత్నమైన బైబ్రరీ, ల్యాబ్ లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయనిఅవగాహన కల్పించడానికి ఇతర ప్రాంతాల్లోని సాంకేతికపరమైన తయారీ కేంద్రాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణిశ్రీ, వీణ, వీరయ్య నాయక్, ఆర్.వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

**● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని అన్నారు,సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినందుకు ఆయన చేసిన కృషి అమోఘమైందన్నారు, పట్టుదల, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికా ప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం,బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏ డిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి,వేముల సురేష్ గ్రౌండ్ వాటర్,డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా పీడీ విజయ, డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్ విద్యాశాఖ సిబ్బంది అప్పారావు,చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయ కుమారి,సతీష్, లచ్చిరాము,బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట నియోజక అభివృద్ధే నా ధ్యేయం

- గత పదేళ్లలో మానుకోటలో గిరిజనులు ,యువత వలసలు వెళ్ళారు.
- మానుకోట నియోజక వర్గం కేంద్రం గానే రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి సన్నాహాలు..
- 200 వందల ఎకరాల ప్రభుత్వ స్థలం గుర్తింపు
- గత ప్రభుత్వంలో కబ్జా జరిగిన భూములపై ఆరా
- మల్యాల లోనే హార్టికల్చర్ యూనివర్సిటీ
- గత బిఆర్ఎస్ హయాంలో వందల ఎకరాలు కబ్జా





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** గత పదేళ్లలో టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలోనీ యువత విద్య ఉపాధి కోసం వలస బాట పట్టారు. ఒక్క నిరుద్యోగి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేదు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ఎన్నో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగానే మానుకోట నియోజకవర్గ కేంద్రంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 200 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి నివేదిక అందించను న్నట్లు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఐదువేల ఎకరాల కు పైగా ప్రభుత్వ భూమి ఉండాల్సి ఉండగా గత ప్రభుత్వంలో కబ్జాకు గురి అయింది. ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు కలిసికట్టుగా సహకరిస్తే కబ్జాకు గురైన భూమిని ప్రజల అవసరాలకు వినోగిద్దామని మహబూబాద్ ఎమ్మెల్యే తెలిపారు.హార్టికల్చర్ యూనివర్సిటీ కోసం స్థల కొరతతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితిలో హార్టికల్చర్ యూనివర్సిటీనీ స్థానికంగా మన మల్యాల కేంద్రంలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ తో పాటు రెవిన్యూ అధికారులతో కలిసి అనంతారం మల్యాల శనిగపురంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు, మండల సర్వేయర్ లక్ష్మణ్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, పట్టణ యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జెడ్పీ హెచ్ఎస్, బయ్యారం పెద్ద చెరువులను సందర్శించిన జిల్లా కలెక్టర్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం బయ్యారం మండలంలో విస్తృతంగా పర్యటించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,లేబర్ రూమ్,వార్డులు,మందుల స్టోర్ గది, ఈడిడి, ఐపి, ఓపీ, సిబ్బంది హాజరు,మందుల స్టాక్ రిజిస్టర్లను, పరిసరాలను పరిశీలించారు, బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని (8) హెల్త్ సబ్ సెంటర్లలో పరిధిలో షెడ్యూలు ప్రకారం వైద్య శిబిరాలు వైద్య కార్యక్రమాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు, కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించాలన్నారు,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ను సందర్శించి,విద్యార్థులకు అందిస్తున్న విద్యా,బోధనలు స్వయంగా పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు, పిల్లల యొక్క జ్ఞానాన్ని వెలికి తీయడం కోసం ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానం వినియోగించాలని, విద్యార్థిని,విద్యార్థులు యొక్క మానసిక, ఆరోగ్య, విద్య,అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు,పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా అందించాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను సాలిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బయ్యారం - నామాలపాడు రహదారి మధ్యలో ఉన్న లోలెవల్ కాజువే(బ్రిడ్జి)ని సందర్శించి వర్షాలు కురుస్తున్న సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ప్రస్తుత వర్షాల నేపథ్యం లో బయ్యారం పెద్ద చెరువును సందర్శించారు. ప్రజలను చేపల వేటకు వెళ్లకుండా చూడాలని,చెరువు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్, స్థానిక తహసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీఐ హనుమంతుని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం గురు వారం రోజున నూతనంగా ఆత్మకూ రు(ఎం)పోలీస్ స్టేషన్‌కు చేరిక అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ (ఎస్హెచ్ఓ)హనుమంతుని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం,కందడి దశరథ రెడ్డి, యాస పద్మ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.సీఐ హనుమంతుకి కాంగ్రెసు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఆయనకు పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు.

# నేత్రదానాన్ని ప్రోత్సహించండి అంధులకు వెలుగునివ్వండి

**నేత్రదానం చేయండి - మరణానంతరం జీవించండి**

**కళ్ళను కాల్చకండి, పూడ్చకండి - నేత్రదానం చేయండి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 28:** సర్వేంద్రి యాణాం నయనం ప్రధానం" అన్నారు. కంటి చూపు ఒకసారి పోతే తిరిగి రానట్టె, అందువల్ల కంటికి ప్రమాదం జరుగకుండా, జబ్బులు రాకుండా జాగ్రత్తపడాలని, భారతదేశంలో 12 లక్షల మంది కార్నియా ఆంధత్వముతో బాధపడుచున్నారని ఇందులో ఎక్కువ మంది చిన్నపిల్లలున్నారని కార్నియా వల్ల నల్లపాపకు కలుగు అంధత్వము వాటి నివారణ గురించి 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లాలో తేది 25-08-2025 నుండి 08-09-2025 వరకు జరుగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. రవి రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మన భారత మాజీ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ ఆగష్టు, 25, 1986 నాడు మొట్టమొదటిసారిగా నేత్రదాన వాగ్దానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచినారని కావున అప్పటి మండి ప్రతి సంవత్సరము మన దేశమంతటా ఈ పక్షోత్సవాలను జరుపుతున్నారన్నారు.ఏ వయస్సు వారైనా మరణించిన “6” గంటల్లోగా నేత్రాలను సేకరించాలని, కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటిశుక్లము ఆపరేషన్ చేయించుకున్న వారయినా నేత్రదానం చేయవచ్చునని ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిపిలిసలు,రక్తక్యాన్సర్, కుష్టురోగులు, ఒళ్లుకాలటం వల్ల మరణించిన వారి కళ్ళు ‘కార్నియల్ గ్రాఫింగ్’కు పనికిరావని కాని పరిశోధనలకు వాడతారన్నారు.మీ ఇంట్లోకాని, బంధువుల్లో కాని ఎవరయినా మరణిస్తే ముందుగా నేత్ర సేకరణ కేంద్రానికి ఫోన్ చేయాలన్నారు. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లని మూసి ఉంచి కంటి రెప్పలపై తడిగుడ్డను కాని గుడ్డపై ఐస్ ముక్కలు గాని ఉంచాలని, తలకింద తలగడనమార్చాలని నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20 నిముషాల లో ప్రక్రియ పూర్తి చేస్తారని అన్నారు. ఆకారంలో ఎలాంటి వికృతము కలుగదు. నేత్రదాన గురించి, నేత్రదాత గ్రహీత గురించి కాని రహస్యంగా ఉంచబడుతుందని నేత్ర సేకరణ నుండి కార్నియా అమర్చే వరకు అంతా ఉచితంగానే నిర్వహించబడుతుందన్నారు. కంటి సంబంధిత వ్యాధులకు సలహాలు, చికిత్స, ఆపరేషన్లు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి, ఆప్తల్మిక్ అధికారులు ఉన్నటువంటి ఆసుపత్రులు/ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు ఉచితంగా లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్‌ను పబ్లిష్ చేసిన ఎంపిడిఓ శేషగిరి శర్మ



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ ఆగస్టు 28:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశముల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 షెడ్యూల్ విడుదల ప్రకారము మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని మిర్యాలగూడ మండలము యందు 65 అసెంబ్లీ పార్ట్ లోని 55180 ఓటర్లను 46 గ్రామపంచాయతీలలో 394 వార్డులలో 55180 ఓటర్లతో ఓటర్ల జాబితా గురువారం గ్రామపంచాయతీలలో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నోటీసు బోర్డు పైన ఓటర్ల ముసాయిదా జాబితా పబ్లిష్ చేయనైనది. అదేవిధంగా 46 గ్రామపంచాయతీలకు (వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ యందు దుర్గా నగర్, సీత్యా తాండ యందు నాన్యతాండ) 48 ప్రదేశాలలో 394 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయనైనది. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నోటీసు బోర్డు పైన పబ్లిష్ చేయనైనది. మండల స్థాయి పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో తేది 30.08.2025 నాడు పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు పైన మరియు ఓటర్ల జాబితా పైన సమావేశము నిర్వహించబడును కావున మండల పొలిటికల్ పార్టీ ప్రతినిధులను హాజరవుటకు కోరనైనది. తేది.28.08.2025 నుండి 30.08.2025 వరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పైన మరియు ఓటర్ల జాబితా పైన ఏమైనా క్లైమ్స్,అభ్యంతరంలో ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. తేది 31.08.2025 నాడు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, సూచనలను పరిష్కరించబడును. తేది.02.09.2025 నాడు జాబితా జిల్లా ఎన్నికల అధికారులచే ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

# గణనాథుడి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలి

- గణనాథుడుకు ప్రత్యేక పూజలు
- అంగ రంగ వైభవంగా

### ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు: ఎస్సై చిర్రా రమేష్ బాబు



**తొలి అక్షరం/నెల్లికుదురు, ఆగస్టు 28:** ప్రతి పూజలో ప్రథమంగా పూజలందుకునే గణనాథుడి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు వేడుకున్నట్లు తెలిపారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని మునిగల వీడు గ్రామంలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా కుల మతాలకు నిలిచేది గణేష్ ఉత్సవాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అపసృతులు జరగకుండా నిర్వాహకులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో తండాల్లో గణేష్ విగ్రహాలను ప్రతిష్టింపజేసుకొని పూజా కార్యక్రమాలు చేపట్టినారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఖైరతాబాద్ మహా గణనాథుడికి సర్పంచుల జేఏసీ వినతి





**తొలి అక్షరం/ఖైరతాబాద్,ఆగస్టు 28:** రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఖైరతాబాద్ మహా గణనాథుడికి సర్పంచుల జేఏసీ వినతి పత్రం అందించింది.సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ బడా గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం మనసుమార్చి తాము అప్పు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన నిధులని విడుదల చేయాలని ఆ గణనాధుడిని కోరినట్లు వారు తెలిపారు.గత రెండేళ్లుగా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా తమ గోడు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఖైరతాబాద్ గణేశుని వద్దకు వచ్చినట్లు చెప్పారు. తెలంగాణ లోని మొత్తం 12769 గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల,సర్పంచులు డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేసి,ఇపుడు ప్రభుత్వం నుంచి నిధులు రాక వడ్డీ చెల్లించలేని స్థితిలో చివరికి వందలమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈనెల 30వ తారీకు క్యాబినెట్ మీటింగ్ లో మంత్రివర్గం సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల చేసే విధంగా తీసుకోవాలని పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని...లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి కేశబోయిన మల్లయ్య,మన్నె పద్మా రెడ్డి,అంజయ్య గౌడ్,వెంకటాపురం రాజేందర్,వెంకట్ రామ్ రెడ్డి,పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం బంజారా హిల్స్ మంత్రుల నివాసంలో బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ,ప్రజా పాలన ప్రభుత్వంలో న్యాయం చేయాలని సర్పంచుల సంఘం మంత్రిని కోరారు.

# ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం రెండు కోట్ల 75 లక్షల వ్యయంతో, పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మోటకొండూరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏఎంసీ డైరెక్టర్ తండు పాండురంగము గౌడ్, చిలువేరి బాలరాజు గౌడ్ , ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేష్ గౌడ్, ఆలేరు పిఎసిఎస్ డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, శివరాత్రి దానయ్య, మోతే మైసయ్య, సముద్రాల సత్యనారాయణ, ఎగిడి యాదగిరి, విట్టల్ నాయక్, పుచ్చుల జాంగిర్, ఎల్లెందుల మల్లేశం గౌడ్, ఎండి నసీరుద్దీన్, టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు నూనె మంతల వెంకటేశ్వర్లు గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పద్మజ, అసిస్టెంట్ సెక్రటరీ దివ్య సిహెచ్, సూపర్వైజర్ శ్రీనివాస్, వి ఆంజనేయులు కంప్యూటర్ ఆపరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కోన రోజు వెంకటేశ్వరరావు,రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, బహుదూర్ పేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూళ్ల నరసింహులు,మాజీ ఎంపీటీసీ ఆర్య ప్రశాంత్ గౌడ్,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్ ,ఆలేరు మండల్ కాంగ్రెస్ పార్టీ తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కవ్వంపల్లి సత్యనారాయణను పరామర్శించిన ఉర్దూ రిపోర్టర్లు...





**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్టు28:** కరీంనగర్ పట్టణంలోని వాల్మీకి నగర్ లో మానకొండూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ రెండవ సోదరుడు కవ్వంపల్లి రాజేశం, ఆగస్టు 20వ తేదీన మరణించినారు. వాల్మీకి నగర్ లో గల వారి ఇంటి వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లికు ఉర్దూ న్యూస్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా రిపోర్టర్స్ వారిని సంతాపం తెలుపుతూ పరామర్శించినారు. నిసార్ అహ్మద్ పర్వానా, సయ్యద్ అస్గర్ హుస్సేన్, మానకొండూర్ రిపోర్టర్(పీసీడబ్ల్యూ న్యూస్ తెలుగు, ఏషియన్ టీవీ ఉర్దూ) మొహమ్మద్ షఫీక్ అహ్మద్, మహమ్మద్ ఆలీముద్దీన్, ఎండి అఫ్జల్ పాషా, హాఫేజ్ రాషెద్, తకివుద్దీన్, ఫయాజ్, ఎండి.షిరాజ్, పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి మానేరు డ్యాం లింక్ కేనాల్లో పడి యువకుడి మృత్యువాత

### పరామర్శించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్..





**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ ఆగస్టు 28:** నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో నివాసముంటున్న యూపీ బస్తీ జిల్లాకు చెందిన షజీ ఉర్ రహ్మాన్ (21) చింతకుంట గ్రామ పరిధిలో ఎలగందల్ రోడ్డులో మానేరు డ్యాం శివారు చింతకుంట కెనాల్ లో నీటిలో మునిగి మృతి చెందగా..సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కాశ్మీర్ గడ్డ మాజీ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతినాతో కలిసి ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కొత్తపల్లి ఎస్సైతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు చేపల వేటకు వెళ్లిన యువకులతో వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం వెతికినప్పటికీ యువకుడి శవం ఇంకా లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# మొబైల్ ఫోన్ దొంగలు అరెస్ట్

### - ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 28:** వినాయక చవితి పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం లస్కర్ బజార్ కుమార్ పల్లి మార్కెట్లలో వస్తువులు తీసుకుంటుండ గా కొంతమంది దొంగలు ఫిర్యాదు దారుల దృష్టి మరల్చి వారి జేబులో ఉన్న సెల్ ఫోన్ ని దొంగతనం చేసినారు గురువారం హనుమకొండ పోలీసులు అట్టి దొంగతనం చేసిన జార?ండ్ కి చెందిన ఐదుగురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 1,50,000 విలువ గల మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసి వారిని రిమాండ్ తరలించడం జరిగినది. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఝార?ండ్ కి సంబంధించిన కొందరు దొంగల ముఠా రెండు రోజుల క్రితం హనుమకొండ స్టేషన్ పరిధిలో ఉన్న రద్దీ ప్రాంతాలలో ప్రజల దృష్టి మరల్చి ఒక ప్లాస్టిక్ కవర్ అడ్డుపెట్టి ప్రజల సెల్ ఫోన్ల దొంగతనం చేస్తున్నారు. కావున ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని కోరారు. అట్టి దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది రావుఫ్ అశోక్ మరియు మహేందర్ లను సీఐ మచ్చ శివకుమార్ అభినందించారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక



**తొలి అక్షరం/పెద్దపల్లి ఆగస్టు 28 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్ష బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్పాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దారుస్సలాంలో మీలాద్ దరూద్ కా దస్తర్ కార్యక్రమం విజయవంతం..





**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ ఆగస్టు 28:** మానవాళికి మార్గాన్ని చూపిన మహనీయుడు.. అజ్ఞానపు అంధకారం లోంచి, ప్రపంచాన్ని వెలికితీసి వెలుగులు నింపిన మహానుభావుడు.. సర్వ మానవాళికి శ్రేయోభిలాషిగా నిలిచే నైతికతలపై వెలుగులు నింపిన గొప్ప ప్రవక్త ( మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) అని, ఆయన చూపిన మార్గంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ నడవాలని, వారి సూచనలను అనుసరించి జీవితం గడపాలని సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయినుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ అన్నారు. సున్నీ మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో.. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన మిలాదున్నబీ సందర్భంగా ఒక లక్షా పాతిక వేల సార్లు దరూద్ షరీఫ్ పఠనం జరిగింది. పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. ఈసందర్భంగా మౌలాన అబుల్ కలాం మిస్బాహి, మౌలాన ఖయ్యూమ్ జియాయి మాట్లాడుతూ క్రీస్తు శకం 15వ శతాబ్దంలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రస్తుత గల్ఫ్ దేశాల ప్రతికూల పరిస్థితుల్లో జన్మించారని, ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) క్రీ.శ. ప్రపంచం మొత్తం చీకటి నుండి బయటపడింది. ఆయన మీ జీవితంలోకి తీసుకురావడానికి వచ్చిన వెలుగు యావత్ మానవాళికి ఆదర్శం, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే స్వర్గానికి చేరుకుంటారన్నారు. మౌలానా అబుల్ కలాం మిస్బాహి ప్రవక్త (స) అద్భుతాలను, విజయాలను వివరించారు. హాఫీజ్ యూసుఫ్ ఖురాన్ పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. హాబీబ్ ఖాద్రి నాత్ చదివిన అనంతరం చివరగా దుఆ జరిగింది. ప్రత్యేకంగా ఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, మాజీ ఎంపీ, మాజీ ఎంఐఎం అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసిలకు అల్లాహ్ స్వర్గం ప్రసాదించాలని, ప్రస్తుత ఎం ఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసిల కోసం ఆయు రారో గ్యాలతో ఉండాలని దుఆ చేశారు. సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ప్రతినిధులు, ఎంఐఎం నగర కమిటీ సభ్యులు, మాజీకార్పొరేటర్లు, ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# టీజేఎస్ ఆధ్వర్యంలో బాధితులకు ఆశ్రయం,భోజనం...

- ఇందిరమ్మ ఇండ్ల కోసం పోరాటం చేస్తాం..
- టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్



**తొలి అక్షరం/హుజురాబాద్/కేశవపట్నం,ఆగస్టు28:** మోలంగూరు గ్రామంలో అకాల వర్షాల వల్ల ఇల్లు పూర్తిగా కూలిపోయిన జంపాల చిట్టిబాబు కుటుంబాన్ని టీజేఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ ఆదుకున్నారు.



భయాందోళనతో గడిపిన ఆ కుటుంబానికి ఎమ్మార్వో సురేఖతో కలిసి రైతు వేదికలో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా, మోరె గణేష్ ఆధ్వర్యంలో వారికి భోజనం, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఎమ్మార్వో సురేఖ మాట్లాడుతూ, ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం మోరె గణేష్ మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ప్రభుత్వంపై కూడా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు మోరే ప్రభాకర్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ దాసరి మొగిలి, చిన్ని, రాజ్ కుమార్, దాసర శివ స్వామి, మోరే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోన్ చేయగానే స్పందించి సహాయం చేసిన మండల పంచాయతీ అధికారి, ఎమ్మార్వోలకు మోరె గణేష్ ధన్యవాదాలు తెలిపారు.